అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -144 బుధవారం 20 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు... ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!


- భారత వాయుసేనలో ఒక శకం ముగింపు..
- చివరిసారిగా గాల్లోకి మిగ్-21
- సెప్టెంబర్ 19న చండీగఢ్‌లో చివరి ల్యాండింగ్
- 1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన యుద్ధ విమానం
- ప్రమాదాల కారణంగా 'ఫ్లయింగ్ కాఫిన్' అనే అపవాదు
- తేజస్ విమానాల ఆలస్యంతోనే సేవల కొనసాగింపు



2లో.

## ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

- ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం
- సరిహద్దు సమస్య పరిష్కారంపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల చర్చలు
- భారత్ లేవనెత్తిన మూడు కీలక అంశాలపై చర్చలు తీసుకుంటామని చైనా హామీ



2లో.

# తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు



- యూరియా కోటా విడుదల చేయండి
- కేంద్రానికి సిఎం రేవంత్ రెడ్డి వినతి
- తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం
- పార్టీలకతీతంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం
- రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం
- తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సిఎం రేవంత్ వినతి

**హైదరాబాద్,ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. మిగతాది 2లో...

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



- విపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి
- ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా
- ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి

2లో.



కాళేశ్వరం కమిషన్ నివేదిక...

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

2లో.

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్

## విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ప్రత్యామ్నాయం
- వకారాబాద్ పర్యటనలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు

**వికారాబాద్ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు.జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో



కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు

## పెట్రో,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి



- గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- చేనేతపై 5శాతం జిఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి
- జిఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కెటిఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్,ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది. ఒక వైపు ప్రతి నెల వేలాది రూపాయాలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జిఎస్టి స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి..

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు

2లో.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును ఈరోజు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది.

జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థాయిలో పనిచేసిన తెలుగు వ్యక్తిని ప్రతిపక్షాలు తమ అభ్యర్థిగా ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి బదులుగా ఇండియా కూటమి సైతం దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. దీంతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరు ఇద్దరు దక్షిణాది నేతల మధ్య ఆసక్తికరంగా మారింది. ఈ ఎంపిక ద్వారా ప్రతిపక్షాలు కేవలం పోటీ ఇవ్వడమే కాకుండా, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖుడిని బరిలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక...
## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

హైదరాబాద్,**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):**
కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు.

కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి
### సుప్రీంలో సునీత లాయర్ వాదన
### సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్

న్యూఢిల్లీ**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):**
వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్దార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు– రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు– సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు– అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు– సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు...
## ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!

న్యూఢిలీ**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):**
భారత వాయుసేన చరిత్రలో చెరగని ముద్ర వేసిన మిగ్–21 యుద్ధ విమానాల ప్రస్థానం ముగింపు దశకు చేరుకుంది. ఆరు దశాబ్దాల పాటు దేశానికి సేవలందించిన ఈ తొలి సూపర్ సోనిక్ ఫైటర్ జెట్, సెప్టెంబర్ 19న చండీగఢ్ ఎయిర్‌బేస్‌లో తన చివరి ల్యాండింగ్ చేయనుంది. 1963లో వాయుసేనలో చేరిన ఈ విమానం, తన వేగం, చురుకుదనంతో ఒకప్పుడు ఆకాశంలో రారాజుగా వెలిగింది.యుద్ధ క్షేత్రంలో అసమాన ధీరుడు1971 భారత్–పాక్ యుద్ధంలో మిగ్–21 విమానాలు కీలక పాత్ర పోషించాయి. ఆ యుద్ధంలో పాల్గొన్న ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) పృథ్వీ సింగ్ బ్రార్ తన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌పై రెండు 500 కేజీల బాంబులు జారవిడిచి, శత్రువులకు చెందిన నాలుగు ఎఫ్–86 సాబ్రే జెట్‌ల నుంచి చాకచక్యంగా తప్పించుకున్నానని ఆయన తెలిపారు.

# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు.

ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.

మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు. రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద ప్రతి రైతుకి 15 వేలు ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది కానీ.. వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6 వేలు మాత్రమే ఇచ్చారని.. ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ– ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని.. విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు.ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు.

# పెట్రో,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని అన్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కొన్ని కీలకమైన ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రజల పక్షాన మా వాదనను వినిపించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను ఏ కోశానా పట్టించుకోని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించింది. చేనేత వస్త్రాలపై ఇప్పుడున్న 5 శాతం జీఎస్టీని కూడా పూర్తిగా రద్దు చేయాలని మరోసారి నేను బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.జీఎస్టీలోని 12 శాతం స్లాబ్‌ను రద్దు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు– కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది ప్రజలను మభ్యపెట్టే మరో 'జుమ్లా' తప్ప మరొకటి కాదు. మొత్తం జీఎస్టీ పరిధిలోని 22 లక్షలకోట్లకు పైగా వచ్చే ఆదాయంలో ఈ 12 శాతం స్లాబ్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఇంత నామమాత్రపు వాటా ఉన్న స్లాబ్‌ను రద్దు చేసి,అందులోని వస్తువులను వేరే స్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలందరినీ ఉద్ధరించినట్లు– మోడీ ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. గత దశాబ్ద కాలంగా పాలు, పెరుగు, పప్పు, ఉప్పు లాంటి నిత్యావసరాలపై కూడా జీఎస్టీ విధించి సామాన్యుడి నడ్డి విరిచింది మీ బీజేపీ ప్రభుత్వం. ఇంతేకాదు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను అడ్డగోలుగా పెంచి లక్షల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది. ఈ పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో విపరీతంగా పెరిగిన ధరలతో దేశ ప్రజలు అల్లాడిపోతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంపదను లూఠీ చేస్తున్న ఈ భారాన్ని తగ్గించకుండా, జీఎస్టీలో నామమాత్రపు మార్పులు చేయడం తో ప్రజలకు ఒరిగే ప్రయోజనం శూన్యం. పెంచిన పెట్రో, ఎల్పీజీ ధరలను తగ్గిస్తేనే రవాణా భారం తగ్గి ఆటోమెటిక్ గా ధరాభారం తగ్గుతుంది. ఇక పెట్రో ధరలను పన్ను రూపంలో కాకుండా సెస్సుల రూపంలో పెంచడం మీరు తీసుకున్న మరో అప్రజాస్వామిక నిర్ణయం అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

### ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం

న్యూఢిల్లీ**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):**
భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్–చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్–బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు, అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు," అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.

ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ,**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు– సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ– అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ– అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు– కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు– కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు– లైట్ తీసుకుంటు–న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు– తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా– బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ– మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా–బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్–భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట–బుంది గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ– ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్దీకరించడానికి ఒడిశాలో కటక్–భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక–ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ కు ఘనంగా సన్మానం



**తల్లాడ/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మంగళవారం మండలంలో గల ఫోటోగ్రాఫర్స్ కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మరియు ,డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు , జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో గల ఫోటోగ్రాఫర్స్ అందరికీ 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ,గుమ్మ నరేష్, గురిజాల నారాయణరావు, ఓంకార్ ,ఎస్ కే ఆసిఫ్, శీలం కరుణాకర్ రెడ్డి, కాసర్ల నరేష్, గోపిశెట్టి నరేష్ ,మొదలగు వారికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు శీలం వెంకట్ రెడ్డి ,కటికి వెంకటేశ్వరరావు, యాచవరపు వెంకటరెడ్డి, నున్న తిరుమలరావు, తోట మురళి వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, మొదలగు వారు పాల్గొని ఫోటోగ్రాఫర్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తల్లాడల్లో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం





**తల్లాడ/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రత్యూష, చేతులమీదుగా రోగులకు పండ్లు బ్రెడ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మంగళవారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ప్రెసిడెంట్ గుమ్మా రామకృష్ణ, ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు ప్రపంచ ఫోటోగ్రాఫర్ పితామహుడు లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి వేడుకలు తల్లాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్, చిట్టెం రామారావు, గుమ్మా నరేష్, గురిజాల నారాయణరావు , ఎస్కే ఆసిఫ్, గోపిశెట్టి నరేష్, నాగబాబు, కిషోర్, శీలం కర్ణాకర్ రెడ్డి, కాసర్లనరేష్ , పోలీస్ సిబ్బంది,తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి..

### -బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్..

**బయ్యారం/ఆగస్టు 19(జర్నలిస్ట్ వార్త):**



బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావం మూలంగా గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ప్రభావం మూలంగా నీటితో నుండి చెరువులు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న కారణంగా బయ్యారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ప్రజలను కోరారు. వర్షాలు ప్రభావం మూలంగా ఎక్కడ చూసినా నీటితో దర్శనమిస్తుండటంతో ప్రజలు ముఖ్యమైన పనులు ఉంటే తప్ప ఈ నాలుగు రోజులు ఇళ్లలో నుంచి బయటికి రావద్దని ప్రజలను కోరారు.పొలాల్లో,ఇళ్ల వద్ద,ఉన్న విద్యుత్ స్తంభాలు సైతం వర్షాలకు తడిసి ఉండటం వలన వాటి కూడా తాగకుండా దూరంగా ఉండాలని, వర్షాల వల్ల స్తంభాలకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉన్న కారణంగా వీటిని తాకితే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తుమ్మల శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. గోడలు తడిసి విద్యుత్తు స్విచ్ బోర్డులో కరెంటు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్న దృష్ట్యా వీటి విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.వర్షాలు వల్ల పిడుగులు పడే అవకాశాలు ఉన్న దృష్ట్యా చెట్లు వద్దకు బయట ప్రదేశాల్లో తిరగవద్దని సూచించారు.వర్షాల కారణంగా ఇబ్బందులు గురైన ప్రజలకు బీజేపీ కార్యకర్తలు సహాయ సహకారాలు అందించాలని కార్యకర్తలకు సూచించారు.వర్షాలు కారణంగా దూర ప్రాంతాలకు వెళ్లేవారు సైతం ప్రయాణాలు విరమించుకోవాలని, అత్యవసర అనుకుంటే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు.తల్లిదండ్రులు చిన్నపిల్లలను సైతం ఇళ్లల్లో నుంచి బయటకు పంప వద్దని జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నుంచి బయట పడవచ్చు అని ఆయన కోరుతున్నారు.

## ఎకరం భూమిలో ముస్లిమ్స్ ప్రార్థన మందిరం.

### సర్వ మతాలు సమానంగా చూడాలి


### ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**వైరా/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** వైరా మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు వారు ఎన్నాళ్ళ నుంచో సరైన ప్లేస్ లేక ఇబ్బందులు పడుతున్నారు ముస్లిం సోదరులు అందరూ కలిసి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం చెరువు బజార్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన స్థలంలో ఏ అయితే ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉంటున్నాయో వాటన్నిటిని ఈ ప్రభుత్వ స్థలంలో నిర్మించి ఒక ఎకరం భూమిలో ముస్లిం సోదరులకు ఈద్గా కు కేటాయించడం జరిగింది. మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో, మున్సిపల్ కమిషన గార్ల సమక్షంలో స్థల పరిశీలించి ఈద్గాకు ఒక ఎకరం భూమి కేటాయించినారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అంతేగాని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, దాసరి దానియేలు, వేముల కృష్ణ ప్రసాద్, పమ్మి అశోక్, ఆది ఆనందరావు, షేక్ సొందు సాహెబ్, షేక్ బాబు జానీ, షేక్ కౌసర్, షేక్ మీరా, మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి శోభాయాత్ర

### ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐ కరుణాకర్.







**హుజురాబాద్/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణములో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ వద్ద ప్రతిమ నెలకొల్పి నిత్య పూజలు చేసి 4వ రోజు మంగళవారం ఊరేగింపు చేశారు. హుజురాబాద్ పురవీధుల్లో తిరిగి మంటపం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు చేశారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొన్నారు. పట్టణ వాసులు భక్తులు కలిసి కోలాట నృత్యాలు చేసి చాలా గొప్ప కార్యక్రమము అని ఇందులో పాల్గొనడం మా అదృష్టమని తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమిలోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షము నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా శ్రీకృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు అమావాస్యలో చీకటికి పోతాడు అంటే జన్మలోకి వెళ్తాడు అని అర్థం అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకి మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ సందర్భంగా హుజూరాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుజూరాబాద్ సీఐ కరుణాకర్ పాల్గొని స్వామివారికి ఖాయా కర్పూరం సమర్పించి పల్లకి మోశారు సీఐ మాట్లాడుతూ చాలా గొప్ప కార్యక్రమము ఇందులో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని శ్రీకృష్ణ భగవానుడు తెలిపిన భగవద్గీత జ్ఞానం అందరూ తెలుసుకొని ఆచరించి సన్మార్గంలో ప్రయాణించాలని తద్వారా మంచి సమాజం నిర్మాణం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి ,ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి లక్షట్ పేట్ శాఖ అధ్యక్షులు రసబత్తుల రావణ్ రాజు, రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి, గోపికృష్ణ, తిరుపతి చారి, రాంబాబు, కుమారస్వామి, రామస్వామి,రాహుల్, శ్రవణ్, అభిరామ్, సిద్ధార్థ్, శివ సాయి, ఫణిందర్, బోయినపల్లి సంతోష్, నరేష్, శ్రీదేవి, జ్యోతి, పద్మ, ప్రియాంక, సరిత, దివ్య, చంద్రవ్వ, మౌనిక, అక్షర, అద్వితీయ, నక్షత్ర, ఆశ్రిత ఆరాధ్య, గోదావరిఖని దివ్య, స్రవంతి, రాకేష్, మోక్షజ్ఞ, ఋషి, సంతోష్, భక్తులు కాలనీవాసులు పట్టణ ప్రజలు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ చేసి, కృత్రిమ కొరత సృష్టి స్తే కఠిన చర్యలు.

### యూరియాకు బదులు నానో యూరియాను స్ప్రే చేయండి. - మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు

**బయ్యారం/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం బయ్యారం మండలంలోని ఎరువులు - పురుగు మందులు షాపు యాజమానులతో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంనకు మండల ప్రత్యేక అధికారి ఏడిఏ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల తహశీల్దార్ నాగరాజు ఆధ్యర్యంలో మండల పోలీస్ శాఖ, వ్యవసాయశాఖ అధికారుల సమక్షంలో యూరియా అమ్మకాలు,కొనుట,ఇతర విషయంలో రైతులకు,షాపులవారు యూరియా నిల్వలు : అధిక ధరకు విక్రయించిన వారి పై తీసుకోవాల్సిన చర్యలపై



సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ఎరువులు పురుగు మందుల షాపు యాజమానులు,సోసైటీ వాళు ్ళ ప్రతి రోజు తప్పనిసరిగా షాపులోని స్టాక్ సంబంధిత క్లోసింగ్ బ్యాలెన్స్ ముగింపు నిల్వ వివరాలు పంపించాలి.యూరియా అమ్మకాలు చేసిన విషయంలలో రైతులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో యూరియా అమ్మకూడదు.నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలి.యూరియా వాడకంలో మెలకువలు పాటించాలి.యూరియా అమ్మకంలో తప్పని సరిగా బయోమెట్రిక్ పద్ధతిలోనే జరగాలి,మండలం రైతులకు మాత్రమే అమ్మకాలు జరపాలి.యూరియా స్టాక్ (నిల్వలు) ఉన్న ప్రతి యాజమాని అమ్మకాలు జరపాలి, అధిక ధరలకు యూరియా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎరువులు,పురుగుమందులు షాపుల యజమానులు , సొసైటీ సిఈఓ, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి





**తల్లాడ/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ స్థానిక మండల ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న ధర్నాకు సిపిఎం తల్లాడ మండల కమిటీ మద్దతు తెలిపింది ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు తాళ్లరాణి అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ అత్యంత భయంకరమైన పరిస్థితుల్లో ప్రతి ఇల్లు తిరిగి ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించిన సమయంలో కొంతమంది కరోనాతో చనిపోయారని ఇప్పటికీ ప్రతిరోజు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశా వర్కర్లు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా ఉండటం అంటే ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు ఆశా వర్కర్లను పెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యేలు ఎంపీలు వారి జీతాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రజల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్న పనిచేస్తున్న ఆశా వర్కర్లకు వేతనాలు పెంచడంలో లేదని అన్నారు పారితోషకాలు కాకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగులకు కల్పించే అన్ని సౌకర్యాలను కల్పించాలని అన్నారు వారి న్యాయమైన డిమాండ్లను సాధించేవరకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పులి కృష్ణయ్య కళ్యాణపు కృష్ణయ్య షేక్ మస్తాన్ చల్లా నాగేశ్వరరావు గుంటుపల్లి వెంకటయ్య సత్తెనపల్లి వీర రాఘవులు గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ముచ్చింతల ఎల్లారావు శంకర్ ధనలక్ష్మి కృష్ణకుమారి ఉమా జ్యోతి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకం గా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ

**రాయపర్తి/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):**గత జ్ఞాపకాలను పదికాలాలపాటు కళ్ల ముందు ఉంచే మధురమైన జ్ఞాపకం ఫోటో అని ఫోటోగ్రాఫర్స్ మండల అధ్యక్షుడు పోగులకొండ అశోక్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో 186వ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షులు పోగులకొండ అశోక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జ్ఞాపకాలు తీయటి అనుభూతులు మధుర ఘట్టాలు వెలకట్టలేని దృశ్యాలను 10 కాలాలపాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేదే ఫోటో అని అన్నారు. ఒక ఫోటో జ్ఞాపకం తరాలు మారిన ఫోటో అనేది శాశ్వతంగా ఉంటుందని అన్నారు. కానీ ప్రస్తుత రోజులలో ఫోటోగ్రఫీ అనేది చాలా దయనీయమైన దుస్థితిలో ఉన్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ ఫోన్, %ూ×% వచ్చిన దగ్గర నుండి ఫోటోగ్రాఫర్స్ రోడ్డున పడ్డారన్నారని అన్నారు. కొన్ని సందర్భాలలో ఫోటోగ్రాఫర్స్ పై దాడులు చేయడం అమానుషమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా ఫోటోగ్రాఫర్స్ కి ఏదైనా సబ్సిడీ ఇచ్చి మేలు చేయాలని



ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం పోటోగ్రఫర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ప్రతినిధులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, ఉపాధ్యక్షులు బొమ్మెర నరేష్, ముఖ్య సలహాదారులు మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆకారపు విష్ణు, కార్యదర్శి రాపాక ప్రశాంత్, పులి మహేందర్, గోరంట్ల ప్రభాకర్, చందు రాము, దాసరి రాము, శ్రీధర్,ఎలుకపెల్లి రమేష్,మొరిపోజు రాజేష్,లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట అధ్యక్షులు బుద్ధ సునీల్ కుమార్, సెక్రెటరీ గారె నర్సయ్య,ట్రెజరర్ కంది ప్రభాకర్, క్లబ్ సభ్యులు రావుల అనిల్ కుమార్, ఎండి నయీమ్, కానూరి వెంకటేశ్వర్లు, పోగులకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







**రాయపర్తి/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):**యూరియా సరఫరా లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరువులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు.వ్యవసాయ సంఘం వారు వారి సొసైటీల ఎదుట ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటిస్తూ టోకెన్లు అందజేసి యూరియా పంపిణీ చేయాలన్నారు.ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు.జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు , యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు.

యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్రిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షింస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో యూరియా కొరత లేదని తగినంతగా అందుబాటులో ఉందని, అవసరం మేరకు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రైవేట్ షాపుల వద్ద అధికారుల ఉండి యూరియా పంపిణీ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్సిడీ యూరియా ఎక్కడ పక్కదోవ పట్టకుండా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు.యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులకు నానో యూనియన్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు.రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు,పండ్లను పరిశీలించారు. తాజా నాణ్యమైన కూరగాయలు పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,మండల వ్యవసాయ అధికారి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల యువత సమాజాన్ని చైతన్యం చేయాలి.

## డా, మేఘన




**వేలేరు/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుతం వర్షాకాలం నేపధ్యంలో సీజనల్ వ్యాధులు విస్తృతంగా ప్రభలుతున్న సంధర్భంగా వేలేరు మండలంలోని వివిధగ్రామాలలో డెంగ్యూ, మలేరియా వైరల్ ఫీవర్ బారిన పడుతున్నారని తెలిసి వేలేరు మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో నవచైతన్య యూత్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు కోడూరి శ్రీకర్ అధ్యక్షుతన ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను మంలంలోని యవతీయువకులు ఆదర్శంగా తీసుకొని సమాజంలోని విభిన్న వర్గాల ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన ఆవస్యకత ఎంతైనా ఉందని వేలేరు మండలప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. మేఘన అన్నారు. మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని ఎస్సి కాలనీలో నవచైతన్య యూత్ అసోషియేన్ కమిటీ అధ్యక్షుడు కోడూలి శ్రీకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిభిరం కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై కాలనీలో, వివిధరకాల జబ్బులకు గురైన వ్యక్తులకు వైద్య పరీక్షలు చేయడమేకాకుండా డెంగీ అనుమానిత కేసులకు వైద్య పరీక్షలు చేసి తగిన మందులను ఇవ్వడం జరిగింది ఈసంధర్భంగా డా. మేఘన మాట్లాడాతూ ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధుల విస్తృతంగా ప్రభలుతున్న నేపధ్యంలో ప్రతిఒక్కరూ తమ ఇండ్లలో నీటినిలువలే లేకుండా జాగ్రత్తలు తీసుకోవడమేకాకుండా ఎవ్వరైనా అనారోగ్యానికి గురైతే ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయడం జరుగుతోందని తెలిపారు. చిని వ్యాధులకు ప్రైవేట్ క్లీనిక్ లను ఆశ్రయించడంవలన ఆర్ధికంగా నష్టపోవడమేకాకుండా అర్హత లేని వైద్యుల చికిత్సతో తమవిలువైన ప్రాణాలను కోల్పోవలసి వస్తోందని అన్నారు. ఎవ్వరికీ ఎలాంటి అనారోగ్యానికి గురైనా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స చేయించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో హెచ్ఎఒ వెంకటేశ్వర్లు, హెచ్ఎన్ కుమారస్వామి, యవచైతన్య యూత్కమిటీ సభ్యులు కోడూరి శ్రీకర్, సోంపెల్లి శ్రీకర్, అక్కల ప్రశాంక్,గూడూరి వరమేష్, మహేష్, శివప్రసాద్, శ్రీనివాన్,మేక రాజు, శంకర్. రవి, రమేష్, సెకండ్ ఎఎన్ఎం కనుకమ్మ, ఆశాకార్యకర్తలు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు.







**వేలేరు/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త) :**
ఏండ్లతరబడి రైతన్నల ఎదురుచూవులే కానీ రైతన్నల బాధలు తీరేవి కాచని ఆవేదన చెందుతునారు.సోమవారం వేలేరు మండలంలోని రైతులకు నరివడా యూరియా దొకకపోవడంతో వేలేరు మండలంలోని పీచర, వేలేరు గ్రామాలలో రైతన్నలు వర్షాలను సైతం లెక్కచేయకుండా ఆగ్రోస్ కేంద్రాల వద్ద రైతులు ఆడ, మగ తేడా లేకుండా బారులు తీరారు ఈనంధర్భంగా రైతులు మాట్లాడుతూ ఏప్రభుత్వం వచ్చినా మాబాధలు తీరడంలేదని ఆవేధన చెందుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వమైనా రైతులకు అనుకూలంగా ఉండీ రైతులకు సరివడా యూరియాను సరఫరా చేస్తదేమోనని ఆలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు నరివడా యూరియా సరఫరా చేయడంలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులకు ఎకరాని ఒక యూరియా బస్త మాత్రమే ఇస్తున్నారని అదికూడా ఎన్ని ఎకరాలు ఉన్నాకూడా రెండు మాత్రమే ఇవ్వడం జరుగుతోందని రెండు యూరియా బస్తాలను ఎన్నికరాలలో చల్లితే వంట లధికముగా వస్తాయో తెలుపాలని తెలుపుతూ అధికారులు తక్షణమే స్పందించి వ్యవసాయానికి సరివడా ఎరువులను ఇచ్చి రైతుల వంటలను ఆదుకోవాలని కోరారు లేనియెడల రాబోయే ఎన్నికలలో రైతుల తదాఖాచూపిస్తామని రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించారు

### మండలవ్యవసాయ అధికారి కవిత వివరాల ప్రకారం



మండలవ్యవసాయ అధికారి కవిత

వేలేరు మండలవ్యవసాయశాఖఅధికారి కవిత వివరాల ప్రకారం వేలేరు మండలంలోని పీచర, వేలేరు గ్రామాలకు దాదాపుగా ఎనిమిది వందల యూలియా బ్యాగులు వచ్చాయని ప్రస్తుతం ఒకరైతుకు రెండు యూరియా బ్యాగులను మాత్రమే ఇవ్వడం జరుగుతోందని తదుపరి వదిహేను రోజుల అనంతరం మరోదఫా యూబియా రాగానే మళ్లీయూరియా బ్యాగులను రైతులకు ఇవ్వడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రస్తు నానో యూలియా వల్ల ప్రతిఒక్కరైతు అవగాహన కలిగి ఉంటే పెట్టుబడి ఖర్చుల తగ్గడమేకాకుండా దిగిమతులు కూడా పెరుగుతాయని తెలిపారు.


# చలో ప్రజా భవన్ జయప్రదం చేయ్యాలి.




**సత్తుపల్లి/ఆగస్టు19(జర్నలిస్టు వార్త):** సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు పెంచాలని, కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22న తలపెట్టిన చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి క్వార్టర్ సింగరేణి పిఓ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులతో జరిగిన గ్రూప్ మీటింగ్ జనరల్ బాడీలో శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఖజానా అవసరం లేదని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు చాలా చోట్ల పిఎఫ్ లు అందించడం లేదని వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని వారు అన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న జరుగు కార్యక్రమానికి కార్మికులందరూ దరఖాస్తులతో ప్రజా భవన్ తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, ఎం రవి, జీ రమేష్, ఎం నాగరాజు, ఎస్ జయరాజు, శ్రీ లక్ష్మీ, రాణి,జయమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంజిల్లాలో యూరియా కొరత లేదు

## - కలెక్టర్ అనుదిప్



**ఖమ్మం/ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):**జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ అనుదిఫ్ అన్నారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా,మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్షించారు.15 రోజులకు 2సార్లు చల్లితే మంచి ఫలితాలుఖమ్మంజిల్లాలోనీ రైతులు ప్రస్తుత అవసరానికి మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ అనుదీప్ తెలిపారు.ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని,రైతులు ప్రస్తుత అవసరానికి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఎకరానికి ఒకేసారి కాకుండా 15 రోజులకు 2 సార్లు చల్లితే మంచి ఫలితాలు వస్తాయి అన్నారు.

# ఎరువులు కూడా నిత్యవసర వస్తువులే



**హనుమకొండ బ్యూరో ఆగస్టు19 /ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త):**ప్రాథమిక సహకార సంఘం ధర్మసాగర్ ఆధ్వర్యంలోని మండల కేంద్రంలో ఎరువుల పంపిణీ కేంద్రం వద్ద రైతులకు యూరియా మరియు నానో ఏరియా వాడకంపై మండల వ్యవసాయ అధికారి రాజేష్ మంగళవారం అవగాహన కల్పించారు. ఎరువులు సూచించిన మేరకే వాడాలని, యూరియా ఎరువు ఒకే దఫాగా వాడకూడదని, మొదటి దఫా నీం (వేప) కోటెడ్ యూరియా మరియు రెండవ దఫా నానో యూరియా ద్వారా చేయడం వల్ల మంచి దిగుబడులు సాధించవచ్చు అని వ్యవసాయ అధికారి ధర్మసాగర్ తెలిపారు. ఎరువుల అమ్మకాలు నిత్యవసరల వస్తువుల చట్టం ( ఈసీ యాక్ట్1955) కిందికి వస్తుందని, అక్రమ అక్రమ నిల్వలు చేసిన, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మిన సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడును. ప్రస్తుతానికి మండలంలో 70 టన్నుల యూరియా ఉన్నది. సరఫరా కూడా నిరంతరంగా జరుగుతున్నది. కావున రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వ్యవసాయ అధికారి తెలిపారు.

# రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపై హెచ్ఆర్సి సీరియస్ నివేదిక సమర్పించాలని ఆదేశం

హైదరాబాద్,**ఆగస్టు19 /ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త):**హైదరాబాద్ రామంతపూర్లో శ్రీ కృష్ణుని శోభాయాత్రలో రథానికి కరెంట్తీగలు తగిలి షాక్ కొట్టడంతో ఆరుగురు మృతి చెందిన ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్ అయింది. సుమోటోగా కేసును స్వీకరించింది. హైదరాబాద్ రామంతపూర్లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదకరమని ఐఈ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది. రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా రాత్రివేళ గోకుల్ నగర్ యాదవ సంఘం దగ్గర శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలమంది యాదవులు, ఇతర కులస్తులు పాల్గొని పూజలు చేశారు. సంబురంగా పిల్లలతో ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రాత్రి 9 గంటలకు రథంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి.. శోభాయాత్ర మొదలుపెట్టారు. ఈ యాత్ర గోకుల్ నగర్ యాదవ సంఘం నుంచి ప్రారంభమై ఓల్డ్ రామంతాపూర్, ఆర్టీసీ కాలనీ, శారదనగర్ మీదుగా సాగింది. రాత్రి 12.15 గంటలకు గోకుల్ నగర్ యాదవ సంఘానికి చేరే క్రమంలో రథాన్ని లాగే వెహికల్ మొరాయించింది. ఎంతకీ స్టార్ట్ అవ్వకపోవడంతో దగ్గరలోనే ఉంది కదా అని సుమారు15 మంది రథాన్ని మండపానికి లాగే ప్రయత్నం చేశారు. అదే సమయంలో జోరుగా వర్షం పడుతున్నది. పై భాగంలో వేలాడుతున్న కేబుల్ వైర్కు తాకి రథం ముందుకు వెళ్లలేదు. దీంతో కర్రలతో ఆ కేబుల్ వైర్ను పైకి లేపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మెయిన్ వైరు తెగి రథానికి తాకడంతో ముందు ఇనుప కడ్డీని లాగుతున్న ఐదుగురు ఎగిరిపడ్డారు. వారిని పట్టుకుని ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దుర్ఘటనలో కరెంట్ షాక్ తగిలి మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఔదార్యం




**హనుమకొండ బ్యూరో ఆగస్టు19 /ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు 1978 ం1979 బ్యాచ్కు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆరున్నర ఫీట్ల స్టీల్ మంగళవారం బీరువాను బహూకరించారు . 47 సంవత్సరాల క్రితం తాము పాఠశాలలో చదువుకున్న ప్రాంతాన్ని నడయాడుతూ, తమ పాఠశాల రోజులను, తమ గురువులను, తమ స్నేహితులను గుర్తు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్కు చెందిన విద్యార్థులు సుదర్శన్ రెడ్డి ,రమేష్ ,దయాకర్ ,సామిల్ ,జయ ప్రకాష్, ఈశ్వర్, రామమూర్తి, శనగం, బుచ్చిమల్లు, చింత శోభ లతోపాటు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్, ఉపాధ్యాయులు కవిత, సురేష్ ,కిరణ్మయి, రామకృష్ణ ,ప్రసన్న ,రమ్యశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి


భద్రాచలం,**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారంఉదయానికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు- వరద నీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. దీంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు లోపలికి వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర

### జలదిగ్బంధంలోనే ఏడుపాయల

మెదక్,**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. వన దుర్గ ఆనకట్టకు 69,000 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆరు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. గర్భగుడినీ మంజీరా ముంచెత్తింది. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు- చేసి అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు. మంజీరా పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్ఎ÷-లో 39,009 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ఎ÷-లో 43,466 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 29.917 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 19.534 టీఎంసీలుగా నమోదైంది.

## ఇందిరమ్మ ఇళ్ల అవతవకలపై విచారణకు ఆదేశం




హైదరాబాద్,**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్గా స్పందించారు. అవకతవకల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు- ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

### ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి

### అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశం



హైదరాబాద్,**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** :విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

# సాండ్ బజార్ ఏర్పాటుతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకెంతో ప్రయోజనం

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో సాండ్ బజార్ లో ఇసుక లభ్యం

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 19(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను మంగళవారం ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనంతరం వారు మాట్లాడుతూ ,మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఉనికిచెర్ల లో కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సాండ్ బజార్ లో నాణ్యమైన ఇసుక ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాండ్ బజార్ లో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీజీఎండిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాండ్ బజార్ లో వినియోగదారులకు సరిపడే విధంగా ఇసుక నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఇసుక కోసం వచ్చే లబ్ధిదారులకు సిబ్బంది ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. సాండ్ బజార్ లో లభించే ఇసుకను తీసుకోవడానికి ఆన్లైన్లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రాని వారికి సిబ్బందినే ఆన్లైన్లో ఇసుక బుకింగ్ చేసి అందించాలన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నందున ఆయా గ్రామాలలో ఇసుక అవసరాలను గుర్తించి ఆయా గ్రామాల వద్దకే ఇసుకను తీసుకెళ్లడానికి ఉన్న మార్గాలను చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 80% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ అయిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఇది అత్యధికమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు తక్కువ ధరలో లబ్ధిదారులకు ఇసుక అందించడమే లక్ష్యంగా సాండ్ బజార్ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్ లో సాండ్ బజార్ లో ఇసుక లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాణ్యమైన ఇసుకను అందించే సాండ్ బజార్ ఏర్పాటుతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఉనికిచర్ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్లో నాణ్యమైన ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీజీఎండిసి అధికారులు మాట్లాడుతూ టీజీఎండిసి పోర్టల్ ద్వారా, లేదా మీసేవ కేంద్రాల ద్వారా, ఆన్లైన్లో ఇసుకను బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసి నోడల్ అధికారి శ్రీనివాస్, పిడి హౌసింగ్ సిద్ధార్థ నాయక్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి ప్రాజెక్ట్ అధికారులు విష్ణువర్ధన్, వినయ్, రాజు, స్థానిక తహసిల్దార్ సదానందం, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

### ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత -ప్రాజెక్టులడ సందర్శనకు పర్యాటకులు రాక

హైదరాబాద్,**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రససింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు- ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల



క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్లో 26 గేట్లు- ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు- తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు- ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు- ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వివరించారు.

# ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

### ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు -ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి

హైదరాబాద్**ఆగస్టు19(జర్నలిస్ట్ వార్త):** ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ,




ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియ చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టు-కున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ



ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీ రంగంలో నిష్ణాత్తు÷నై వారిచే ఏర్పాటు- చేసిన ప్రత్యేక కమిటీ- విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీ-లను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ-లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు- మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్ఓ మల్సూర్లు అందచేశారు.